నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం | మే 13, 2024 | www.navatelangana.com

పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

పోలింగ్ ప్రక్రియ లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని కేంద్ర సాధారణ ఎన్నికల పరి శీలకులు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య అన్నారు.ఆదివారం ఎనుమముల మార్కెట్ యార్డ్ లో కొనసాగుతున్న ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు, బండారి స్వాగత్ రణ్వీర్ చంద్‌తో కలసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్యతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ఎన్నికల్లో పోలింగ్‌కు అవసరమైన సామగ్రి తరలింపు, తీసుకురావడంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పక్కాగా విధులు నిర్వహించాలని ఎన్నికల అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గపరిధిలోని వరంగల్ జిల్లాలోని వరంగల్ తూర్పు అసెంబ్లీ సెగ్మెంట్లో 230 పోలింగ్ కేంద్రాలకు, మొత్తం 21 రూట్లలో, వర్ధన్నపేట అసంబ్లీ సెగ్మెంట్లో 279 పోలింగ్ కేంద్రాలకు మొత్తం 37 రూట్లలో బస్సులు రూట్‌మాప్ ఆధా రంగా పోలింగ్ కేంద్రాలకు సిబ్బం దిని, ఎన్నికల సామగ్రిని తీసుకెళ్లాయని, సెక్టోరియ ల్ అధికారుల సమక్షంలోనే ఈ బస్సులు వారికి కేటాయించిన రూట్లలో, ప్రతి బస్సుకు పోలీసులు ఎస్కార్ట్‌గావెళ్లాయన్నారు. ఆదివారం ఏనుసుమా మూల మార్కెట్ యార్డులో వరంగల్‌తూర్పు, వర్ధన్నపేట అసెంబ్లీ సెగ్మెంట్ల డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఈ వీఎంలు, వీవీప్యాట్ల పంపిణీ ఏర్పాట్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగి సిందని ఏఆర్‌ఓలు అశ్విని తానాజీ వాఖేడే, సిదం దత్తులు తెలి పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్‌రావు, విజయ్‌సాగర్‌లు పాల్గొన్నారు.





అనాలోచిత ఆలోచనలతో పార్టీ మారవద్దు : చల్లా

నవతెలంగాణ-గీసుకొండ

బీఆర్ఎస్ పార్టీలో ఉన్న నాయకులు అనాలోచితం గా ఆలోచించి పార్టీలు మారొద్దని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని గట్టికింది పల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు నాంపల్లి సారంగపాణి ఆధ్వర్యంలో చల్లా ధర్మారెడ్డి సమక్షంలో ఆయన నివాసములో బీఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారికి కండువాగప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి. పార్టీలో చేరిన వారిలో,పులి శంకర్,పులి రవి,పులి అనిల్,చిలుపూరి రవి,పులి రాజు పులిబిక్షపతి,పసుల రాజులతో పాటు 20 మంది కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కషి చేసిన ప్రతి నాయకుడిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలతో అధికారులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గీసుకొండ

మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన పేర్లలింగ య్య శనివారం ఉదయం అనారో గ్యంతో బాధపడుతూ మృతి చెం దారు. ఇదే గ్రామానికి చెందిన చాపర్తి యశ్వంత్ కొన్ని రోజుల క్రితం బ్రెయిన్ డెడ్‌తో మృతిచెందారు. వీరిరువురి కుటుంబాలకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని మండల కాంగ్రెస్ నాయకులు అల్లం మర్రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్ము శ్రీకాంత్, కందికొండ రాజు, గాడుదుల బొందాలు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి కునమల్ల అని ల్, మేకల రాజ్‌కుమార్, మాదాసి రాంబాబు, మర్రి చేరాలు, మర్రి చిన్న ఎ ల్లయ్య, మర్రి క్రాంతి, గాడుదుల లచ్చయ్య, పేర్ల రాజయ్య, చాపర్తి రాజు, చాపర్తి నాగరాజు, మూగల సూరయ్య, చాపర్తి చేరాలు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని అన్నారం షరీఫ్ గ్రామంలో ఆదివారం బత్తిని వెంకటయ్య (93) అనారోగ్యం తో మతి చెందగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరమర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్ ఉన్నారు.

ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

నవతెలంగాణ-హనుమకొండ

కమ్యూనిస్టు యోధుడు బత్తిని వెంకటయ్య మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు అని సీపీఐ రాష్ట్ర నాయకులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. రాయపర్తి మండలం అన్నారం షరీఫ్‌లో సిపిఐ సీనియర్ నాయకులు బత్తిని వెంకటయ్య మృతి చెందడం పట్ల సిపిఐ రాష్ట్ర నాయకులు తాటిపాముల వెంకట్రాములు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు సానుబూతిని తెలియజేశారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏబీ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని చాంప్లా తండాలో ఆదివారం విద్యుదాఘాతంతో పాడి గేదె మతి చెందింది. చాంప్లా తండాకు చెందిన గుగులోత్ రవీందర్ తన పాడి గేదెను మేత కోసం వదిలాడు. కాగా విద్యుత్ వైరు కిందికి వేలాడుతున్న క్రమంలో గేదె అటు వైపు మేత మేస్తుండగా వైరు తగిలి విద్యుత్ షాక్ తో అక్కడిక్కడే మతి చెందినట్లు బాధిత రైతు రవీందర్ తెలిపారు . మతి చెందిన పాడి గేదె విలువ సుమారు రూ.60,000 ఉంటుందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరాడు.

నరేంద్ర మోదీ పాలనలో దేశం నాశనమైంది

నవతెలంగాణ-పర్వతగిరి

నరేంద్ర మోదీ పాలన లో దేశం నాశనమైపోయిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డూరి కుమారస్వామి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంటు నియోజకవర్గ లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండని విజ్ఞప్తి చేశారు. నరేంద్ర మోడీ చేతిలో దేశం ఎంతో నాశనమైంది .10 సంవత్సరాల పాలనలో వందేళ్ల వెనుకకు నెట్టి వేయబడిందన్నారు.బ్యాంకుల వద్ద వద్దుల ప్రాణాలు తీసింది. జీఎస్టీతో పేదలపై ధరల భారం మోపిందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెంచిందని,ప్రభుత్వ ఆస్తులను కార్పోరేట్లకు కట్టబెట్టిందన్నారు. ప్రశ్నించే వారిపై ఉప కేసు పెట్టి జైలు పాలు చేసి జైలలో మగ్గేటట్టు చేసిందని హక్కుల కోసం పోరాడిన అన్నదాతలపై తూటాలు పేల్చిందన్నారు.

నేటి పోలింగ్‌కు సర్వం సిద్ధం

- వరంగల్‌లో 42 మంది, మహబూబాబాద్‌లో 23 మంది అభ్యర్థులు
- 144 సెక్షన్ అమలు - నిఘా నీడలో పోలింగ్ కేంద్రాలు









నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పార్లమెంటు ఎన్నికల పోలింగ్ సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభంకానుంది. ఆదివారం వరంగల్ ఏ నుమా ముల మార్కెట్, ఆయా నియోజకవర్గ కేంద్రాల్లోని డి స్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి పోలింగ్ సిబ్బంది పోలింగ్ సామాగ్రిని తీసుకొని పోలింగ్ కేంద్రాలకు మధ్యాహ్నం నాటికే చేరుకుని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. సోమవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. తొలుత గంట ముందు అధికారులు మాక్ పోలింగ్‌ను ఎన్నికల ఏ జెంట్ల సమక్షంలో నిర్వహించనున్నారు. సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. భూపాల పల్లి, ములుగు నియోజకవర్గాల్లో మాత్రమే పోలింగ్ సా యంత్రం 4 గంటలకే ముగుస్తుంది. వరంగల్ పార్లమెంటు నియోజక వర్గం (ఎస్సీ)లో ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య పోటీ వుంది. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం (ఎస్టీ)లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపిల మధ్యనే పోటీ వుంది.

పార్లమెంటు ఎన్నికలు నాల్గవ విడత ఈనెల 13వ తేదీన జరగనున్నాయి. ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో భూపాలపల్లి నియోజకవర్గంలో మాత్రమే పోలింగ్ సాయంత్రం 4.00 గంటల వరకు ముగియనుంది. తొలుత పోలింగ్ సమయం సాయంత్రం 5 గంటల వరకే అని ఆదేశాలిచ్చినా తీవ్రమైన ఎండల వల్ల పోలింగ్ సమయాన్ని సాయంత్రం 6గంటల వరకు పెంచారు. మహబూబాబాద్ నియోజకవర్గం లో ములుగు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాల పరి ధిలోమాత్రం పోలింగ్ సాయంత్రం 4 గంటలకే ముగియనుంది.

గుర్తింపు కార్డులే కీలకం..

ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఓటరుకు ఎన్నికల గుర్తింపు కార్డు లేనట్లయితే 12 ప్రత్యామ్నాయ ఐడి కార్డులను ఉపయోగించుకోని ఓటు హక్కు పొందడానికి అవకాశం వుంది. ఆధార్ కార్డు, ఉపాధి హామి జాబ్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్, ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో జారీ చేయబడిన అధికారిక గుర్తింపు కార్డు, హెల్త్ ఇన్స్యూరెన్స్ స్మార్ట్‌కార్డు, కార్మిక శాఖ స్మార్ట్ కార్డు, సర్వీస్ ఐడి కార్డు, బ్యాంకు లేదా పోస్టాఫీసు పాసుబుక్, పాన్‌కార్డు, ఫోటో కలిగిన పెన్షన్ డాక్యుమెంట్,యునిక్ డిసేబిలిటీ ఐడి కార్డును చూపి ఓటు హక్కును వినియోగించుకునే అవకాశముంది.

వరంగల్ పార్లమెంటు బరిలో 42 మంది

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం (ఎస్సీ)లో 42 మంది అభ్యర్థులు పోటీలో వున్నారు. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్యనే పోటీ వుండనుంది. ఈ నియోజకవర్గంలో మొత్తం 18 లక్షల 24 వేల 466 మంది ఓటర్లున్నారు. ఇందులో మహిళలు 9 లక్షల 28 వేల 648 మంది వుండగా, పురుషులు 8లక్షల 95 వేల 421 మంది వున్నారు. ఈ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో వుండే వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట (ఎస్సీ), స్టేషన్‌ఘన్‌పూర్ (ఎస్సీ), పాలకుర్తి, పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల్లో 1900 పోలింగ్ స్టేషన్లున్నాయి.

మహబూబాబాద్ బరిలో 23 మంది అభ్యర్థులు

మహబూబాబాద్‌పార్లమెంటు నియోజకవర్గం (ఎస్టీ)లో 23 మంది అభ్యర్థులు రంగంలో వున్నారు. ఈ ని యోజకవర్గంలో 15 లక్షల 32 వేల 366 మంది ఓటర్లున్నారు. ఇందులో 7 లక్షల 47 వేల 836 మంది పురుషులు, 7 లక్షల 84 వేల 424 మంది మహిళలున్నారు.

1,159 పోలింగ్ కేంద్రాలలో లైవ్ వెబ్‌క్యాస్టింగ్ నిర్వహిస్తున్నారు. 62 కేంద్రాల్లో వీడియో చిత్రీకరణ ఏర్పాట్లు చేశారు. 650 పోలింఒగ్ కేంద్రాల బయట సీసీటీవీ కవరేజ్ వుంది. 335 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. 317 మైక్రో అబ్జర్వర్లు పనిచేస్తున్నారు. పోలింగ్‌లో 8,683 మంది సిబ్బంది పనిచేస్తున్నారు.

ఈ పార్లమెంటు నియోజకవర్గంలో 33 వేల 180 మంది దివ్యాంగుల ఓటర్లున్నారు. ఈ నియోజకవర్గంలో రూ.1.31 కోట్ల నగదును ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్నారు. మద్యానికి సంబంధించి 1,417 కేసులను నమోదు చేశారు. 824 మందిని ఇప్పటి వరకు వివిధ కేసుల్లో అరెస్టు చేశారు.

ములుగులో నిఘా నీడ

మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలోని ములుగు నియోజకవర్గంలో 2 లక్షల 33 వేల 191 మంది ఓటర్లున్నారు. మొత్తం 307 పోలింగ్ కేంద్రాలున్నాయి. నక్సల్స్ ప్రభావిత నియోజకవర్గం కావడంతో ఇక్కడ పోలింగ్ ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకే ముగియనుంది. 62సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పోలీసు శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. 4 కంపెనీల సిఆర్‌పిఎఫ్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించనున్నారు.

144 సెక్షన్ అమలు

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఐదుగురు కంటే ఎక్కువ మంది సమావేశాన్ని కావడాన్ని ఎన్నికల సంఘం నిషేధించింది. 144 సెక్షన్‌ను అమలు చేస్తున్నారు. 14వ తేదీ సాయంత్రం 4.00 గంటల వరకు ఈ సెక్షన్‌ను అమలు చేయనున్నారు.

జూన్ 4న ఓట్ల లెక్కింపు

జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగనుంది. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో లెక్కించనున్నారు. ఇందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపును మహబూబాబాద్‌లోని సాంఘిక సంక్షేమ శాఖ జూనియర్ (బాలికల) కళాశాలలో నిర్వహించనున్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

స్వేచ్ఛగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించి పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను పరిశీలించిన ఆయన చెక్ లిస్ట్ ప్రకారం మెటీరియల్ పరిశీలన చేసుకోవాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది తమకు అందించిన సామాగ్రిని సరిచూసుకొని ఏమైనా ఇబ్బందులు ఉంటే సెక్టార్ అధికారులకు తెలియజేయాలన్నారు. సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమన నిబంధనలను తు.చ. తప్పక పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఉదయం 5.30 గంటలకు పార్టీ ఏజంట్లు సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలని అన్నారు. ఓటు హక్కు వినియోగం రహస్య పద్ధతిలో జరుగుతుందని, బహిర్గతం చేయడం నిషేదమని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, మారణాయుదాలు, నీళ్ల బాటిల్స్ నిషేదమని తెలిపారు. అలాగే ఓటు హక్కు వినియోగాన్ని ఫోటోలు తీయడం నిషేదమని తెలిపారు. రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వు పోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలన్నారు. వేసవిని దష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని టెంట్లు చల్లని త్రాగునీరు, ఫ్యాన్లు, క్యూ లైన్లు, వయోవద్ధులకు, దివ్యాంగులకు వీల్ చైర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వద్ధులు, దివ్యాంగులు, గర్భిణిలు క్యూలైన్లో వేచి యుండకుండా తక్షణమే ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. పోలింగ్ శాతం పెంచేందుకు విస్తతంగా ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని, జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదు కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, ఎన్నికల సంభందిత అధికారులు పాల్గొన్నారు.





పోలింగ్ కేంద్రాల్లో కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ-హనుమకొండ

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం జరగనున్న పోలింగ్ నిర్వహణకు పోలింగ్ కేంద్రాలలో అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఓటర్లను ఆకట్టుకునేలా జిల్లాలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను మోడల్ పోలింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దారు.కాజీపేట ఫాతిమా నగర్ లోని సెయింట్ గాబ్రియల్ హైస్కూల్, కుమార్ పల్లి కొత్తూరు జెండా సమీపంలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లలో ఏర్పాటుచేసిన మోడల్ పోలింగ్ కేంద్రాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదివారం సాయంత్రం పరిశీలించారు.సెయింట్ గాబ్రియల్ పాఠశాలలో భారతదేశంలో ఎన్నికల నిర్వహణ- చారిత్రాక దశ్యాలతో కూడిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వాటి గురించిన వివరాలను మోడల్ పోలింగ్ కేంద్రం ఇన్చార్జి, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు.

దేశంలో తొలిసారిగా 1951లో జరిగిన ఎన్నికలలు మొదలుకుని ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల వరకూ అరుదైన చిత్రాలతో మోడల్ పోలింగ్ కేంద్రాన్ని తీర్చిదిద్దారు. అదేవిధంగా సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన మహిళా పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో ఎన్నికల విధులు నిర్వర్తించనున్న మహిళా సిబ్బంది ప్రత్యేకంగా తయారుచేసిన తలపాగాలు ధరించడంతో కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. జిల్లాలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మోడల్ పోలింగ్ కేంద్రాల గురించిన వివరాలను డిఆర్డిఓ నాగ పద్మజ జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు.

అంతరాష్ట్ర సరిహద్దు వద్ద నిఘా ఏర్పాటు

డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలనే లక్ష్యంతో కాటారం సబ్ డివిజన్ పరిధిలో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలో 305సివిల్ పోలీసులతో పాటు ఫారెస్ట్ బీటా ఆఫీసర్లు 11 సీఆర్పీఎఫ్ కంపెనీలు నాలుగు టి ఎస్ స్పెషల్ పోలీసులు, ఐదుగురు సిఐలు 12 మంది ఎస్ఐలు ఇద్దరు డిఎస్పీ లు ప్రత్యేక నిఘా పెట్టినట్టు తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో స్పెషల్ స్క్వాడ్ బందాలు తనిఖీలు నిర్వహించాయని,సరిగద్దు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా పెంచామని చెప్పారు. ఎన్నికలవేళ పోలీసులు వ్యవహరించాల్సిన తీరుపై అవగాహన కల్పించినట్టు పేర్కొన్నారు. మారుమూల అటవీ ప్రాంతాల్లో కొద్ది రోజులుగా గ్రామస్తులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ పోలింగ్ పెంచడం లక్ష్యంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అంతరాష్ట్ర వంతెనపై పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.



హోరు గాలికి కరెంట్ కట్

పోలింగ్ సిబ్బందికి తప్పని ఇబ్బంది

నవతెలంగాణ-గణపురం

నేడు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం జిల్లా కేంద్రం నుండి పోలింగ్ సిబ్బంది, మెటిరియల్‌తో పోలింగ్ కేంద్రాలకి చేరుకున్నారు. సోమవారం జరిగే పోలింగ్లో భాగంగా మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో 8 పోలింగ్ బూత్లు ఏర్పాటు చేయగా ఎన్నికల సిబ్బంది ప్రత్యేక వాహనాల్లో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. రాత్రి హెూరుగాలి వీయడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగి నిలిచిపోయింది. దీంతో విధులకు వచ్చిన సిబ్బంది. చిమ్మని చీకట్లోనే తమ తమ సెల్ ఫోన్లైటింగ్లో భోజనాలు చేశారు. కాగా భారీ వర్షసూచన ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినప్పటికి ఉన్నతాధికారులు విద్యుత్ కొరకు ప్రత్యమ్నాయం ఏర్పాట్లు (బ్యాటరీ లైట్స్) ఏర్పాట్లు చేయకపోవడంతో ఎన్నికల సిబ్బంది చీకట్లో ఇబ్బందులు ఎదుర్కొని బిక్కుబిక్కుమంటూ గడిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
సోమవారం | మే 13, 2024 | www.navatelangana.com

టూరిజం మేనేజ్‌మెంట్ ఇంచార్జ్‌గా డాక్టర్ రాజ్‌కుమార్ నియామకం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయ చరిత్ర టూరిజం మనేజ్‌మెంట్ విభాగ నూతన ఇంచార్జ్ విభాగ అధిపతిగా టూరిజం మానేజ్మెంట్ ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ సిహెచ్.కుమార్‌ను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారీచేయగా వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ చేతుల మీదుగా అందుకున్నారు, డాక్టర్ రాజ్ కుమార్ 2001 సంవత్సరంలో పార్ట్ టైం అధ్యాపకునిగా విశ్వవిద్యాలయంలో ప్రవేశించారు, 2012 వ సంవత్సరంలో ఒప్పంద అధ్యాపకులుగా పదోన్నతి పొందారు. 15పైగా జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పత్రాలు సమర్పించారు. డాక్టర్ రాజ్ కుమార్ ప్రతాపరుద్ర వసతి గృహానికి సంయుక్త సంచాలకులుగా, యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎంటిఎం విభాగ ఇంచార్జ్ హెడ్‌గా, క్యాంపస్ కళాశాల ఎంటిఎం ఇంచార్జ్‌గా పని చేశారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయ కామన్ మెస్, అంబేద్కర్ హాస్టల్, క్రీడా హాస్టల్‌లకు సంయుక్త సంచాలకులుగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ స్టడీ సెంటర్ సంచలకులు గా ఉన్నారు, డాక్టర్ రాజ్ కుమార్ ప్రస్తుత విభాగ అధిపతి ఆచార్య టి.మనోహర్ నుంచి నేడు బాధ్యతలు స్వీకరించారు. ఆచార్య టి.మనోహర్ రాజీనామా చేయటం తో ఈ ఖాళీ ఏర్పడింది. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ రాజ్‌కుమార్‌ను అభినందించారు.

పకడ్బందీ పోలింగ్‌కు సర్వంసిద్ధం : కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-హనుమకొండ

సోమవారం జరిగే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌ను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం జరగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు సంబంధించి వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఎన్నికల సిబ్బందికి అందించే పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆదివారం పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఎన్నికల సిబ్బందికి ఈవీఎంలు, పోలింగ్ సామగ్రి పంపిణీ కోసం చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలు అదనపు కలెక్టర్ ఎ.వెంకటరెడ్డి, ఏఆర్వోలు డాక్టర్ కె.నారాయణ, వెంకటేష్‌లను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎన్నికలఅధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ సోమవారం ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. పోలింగ్ నిర్వహణకు కేటాయించిన ఎన్నికల సిబ్బంది ఆదివారం సాయంత్రం వరకు చేరుకుంటారని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం వివిధ సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల వద్ద షేడ్ నెట్, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తదితర వసతులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఓటర్లు ఎన్నికల్లో తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ జిల్లా ఓటర్లకు పిలుపునిచ్చారు. సోమవారం జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకో వాలని ఓటర్లకు స్వాగతం పలికారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో 244 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 2,83,446 మంది ఓటర్లు ఉన్నారని తెలి పారు. పరకాల నియోజకవర్గం పరిధిలో 239 పోలింగ్ కేంద్రాలు, 2,22,383 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని హనుమకొండ జిల్లాలో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

పోలింగ్ కేంద్రాలకు తరలిన ఎన్నికల సిబ్బంది

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది పోలీసు లభద్రత మధ్య వాహనాల్లో తరలారు. ఈవీఎంలు, పోలింగ్ సామాగ్రితో ఎన్నికల అధికారులు, సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు బయలుదేరారు. పోలింగ్ సిబ్బంది తరలుతున్న వాహనాల ముందు పరకాల ఏఆర్ఓ డాక్టర్ కె.నారాయణ, పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ జెండా ఊపారు. డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికి అధికారులు భోజన, టి, తదితర వసతులను కల్పించారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికి ఏఆర్వోలు పలు సలహాలు సూచనలు చేశారు.

చక్రపాణి కుటుంబానికి సీపీఎం నేత పోతినేని సుదర్శన్‌రావు పరామర్శ



నవతెలంగాణ-హనుమకొండ

ఈనెల 3న వడదెబ్బతో సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి తండ్రి బొట్ల పోశాలు మృతి చెందగా ఆ కుటుంబాన్ని ఆదివారం సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలుతో కలిసి పోశాలు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రావు మాట్లాడుతూ పోశాలు ఎంతోకష్టపడి వారి ముగ్గురు కుమారులను ఉన్నత చదువులు చదివించారని ఆయన రెండవ కుమారుడు కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేస్తున్నారన్నారు. ఆ కుటుంబానకి పార్టీ అండగా ఉంటుందన్నారు. పోశాలు మరణం వారి కుటుంబానికి తీవ్రలోటు అని ఆయన అన్నారు. వారి కుటుంబానికి రాష్ట్ర పార్టీ వైపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ పరామర్శలో పోశాలు కుమారులు బొట్ల కుమారస్వామి, సీపీఎం హనమకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, బొట్ల రంజిత్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు ప్రజలు సహకరించాలి

- పరకాల ఏసీపీ కిషోర్ కుమార్



నవతెలంగాణ-శాయంపేట

ఈనెల 13న చర్యనున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలు సహకరించాలని పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ కోరారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆదివారం ఎస్సై ప్రమోద్ కుమార్ అధ్యక్షతన ఎన్నికల విధులలో పాల్గొంటున్న పోలీస్ సిబ్బందికి అవగాహన సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఏసిపి కిషోర్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఎన్నికల నేపథ్యంలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఐదుగురికి మించి గుంపులుగా ఉండకుండా చూడాలని ఆదేశించారు. ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు బార్డర్ సెక్యూరిటీ పోలీస్ బలగాలతో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికల కేంద్రాల వద్ద ప్రచారాలు నిర్వహించకుండా చూడాలని ఆదేశించారు. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ రంజిత్ రావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నిఘ కెమెరాల పర్యవేక్షణలో పోలింగ్ కేంద్రాలు



నవతెలంగాణ-శాయంపేట

పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద అధికారులు సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా అధికారులు సీసీ పర్యవేక్షణలో ఎన్నికల ప్రక్రియ కొనసాగించనున్నారు. సోమవారం జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం ప్రొసీడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రొసీడింగ్ ఆఫీసర్లు, పోలింగ్ సిబ్బంది ఈవీఎం లతో పోలింగ్ కేంద్రాలకు రూట్ ఆఫీసర్ల పర్యవేక్షణలో చేరుకున్నారు. పంచాయతీ కార్యదర్శులు పోలింగ్ సిబ్బందికి త్రాగునీరు, టీ, స్నాక్స్ అందించారు. భోజన వసతి కూడా సమకూర్చుతున్నట్లు తెలిపారు.

కేయూ వీసీ పీఠం ఎవరిని వరించేనో ?

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పదవీకాలం ఈ నెలలో ముగియడంతో ప్రస్తుత కేయూ ఉపకులపతి ఆచార్య టి. రమేష్ పాటు రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలకు ఉపకులప తులుగా పనిచేసిన మరో ము గ్గురు దరఖాస్తు చేసుకున్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకుల పతి, ఆచార్య బి.వెంకటరత్నం, కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతిగా పనిచేసిన ఆచార్య ఎండీ.ఇక్బాల్‌అలీ, నల్గొండలోని మహా త్మాగాంధీ విశ్వవిద్యాలయం ఉప కులపతిగా పనిచేసిన ఆచార్య ఖాజాఅల్తాఫ్ హుస్సేన్లు పోటీలో ఉన్నారు. కాకతీయ యూనివర్సిటీలో విసిగా పోటీ సంఖ్య 55కు పెరిగినా రాజకీయ జోక్యం ఇప్పటికే రాజకీయ నాయకుల ప్రదక్షిణలు చేస్తున్నారు. జోరుగా పైరవులు ముమ్మరం చేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలు ముగిసిన వెంటనే ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ ఈసీ అనుమ తితో ఉప కులపతులను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఒక ప్రకటన విడుదల చేశారు. మరో వైపు దరఖాస్తు చేసుకున్న పేర్లను నిఘా వర్గాలకు పంపించినట్లు తెలిసింది. త్వరలోనే సేకరించిన సమా చారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తారని తెలిసింది.

ఉప కులపతి పదవి అకడమిక్ సంబంధించినప్పటికీ నియామకంలో రాజకీయ ప్రమేయం కీలకంగా మారింది. అధికార పార్టీకి అనుకూ లంగా ఉన్నవారికే పదవి లభించడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో ఆశావహులు అధికార పార్టీ నేతల చుట్టూ ప్రదక్షిణలు మొదలు పెట్టారు.

శాయంపేటలో కన్నుల పండుగగా కళ్యాణ మహోత్సవాలు



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ శివ మార్కండేయ ఆలయంలో శ్రీ ఏకాదశ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఆదివారం మూడవరోజు అంగరంగ వైభవంగా జరిగాయి. భద్రకాళి దేవస్థానం అర్చకులు గణేష్ ఆత్రేయ శర్మ, దుర్గా సాయి శర్మ, ప్రద్యుమ్న శర్మ అచ్యుత్ శర్మ, సాయి ప్రణీత్ శర్మ, సాయి రాజేష్ శర్మ దుర్గాప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి, శ్రీ శివ మార్కండేయ స్వామి, పర్వత వర్ధిని, శ్రీదేవి, భూదేవి, శ్రీ వెంకటేశ్వర స్వామి, పంచముఖ ఆంజనేయస్వామి, నాగదేవత విగ్రహాలకు పంచామత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మూలమంత్ర హవనం, హెూమాలు నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి, పర్వత వర్ధిని శివ మార్కండేయస్వామి కళ్యాణ మహోత్సవాలను వేద మంత్రోచ్చారణాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.

అనంతరం హైకోర్టు న్యాయవాది మామిడి రూపేందర్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్య ప్రకాష్, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, ఆలయ అర్చకులు మార్త రాజకుమార్, తాటిరమేష్, చిందం కర్ణాకర్, గ్రామస్తులు బాసాని వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, సదాశివుడు, చంద్రమౌళి, రమేష్, భక్తులు పాల్గొన్నారు.

మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రెండు మోడల్ పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేసినట్లు ఆత్మకూరు గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆత్మకూరు గ్రామంలోని 104 పోలింగ్ కేంద్రం బతుకమ్మ పోలింగ్ కేంద్రం గాను నామకరణం చేశారు. ఇట్టి పోలింగ్ స్టేషన్లో 1031 మంది ఓటర్లు ఉన్నారు. అలాగే 105 పోలింగ్ కేంద్రాన్ని మహిళ పోలింగ్ కేంద్రంగా నామకరణం చేశారు. ఇందులో 1029 మంది ఓటర్లు ఉన్నారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేకమైన ఏర్పాట్లను చేశామని శ్రీనివాస్ తెలిపారు. ఏర్పాట్లలో భాగంగా రెండు పోలింగ్ కేంద్రాలను మామిడి తోరణాలు, బంతిపూలు కొబ్బరి మట్టలు, అరటి తోరణాలతో అలంకరించి ఓటర్లను ఓటు వేయుటకు మరింత అవకాశం కల్పించుటకు గాను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అందంగా తీర్చిదిద్దారు.

ఈ మండలంలో గల 32 పోలింగ్ కేంద్రాలకు గాను ఆత్మకూరులోని గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో గల రెండు పోలింగ్ కేంద్రాలను ఎంపిక చేసి ప్రత్యేక వసతులు కల్పించారు. మహిళా పోలింగ్ కేంద్రంలో బాలింత తల్లులకు ప్రత్యేక గది ఏర్పాటు చేయబడినది. చంటి పిల్లలతో వచ్చు తల్లులకు వారి పిల్లలు ఆట లాడుకొనుటకు గాను ప్రత్యేక క్రీడా పరికరములు ఏర్పాటు చేసినట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ మోడల్ పోలింగ్ కేంద్రాలు ఓటర్లకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

నవతెలంగాణ-ఆత్మకూరు



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం పోలింగ్ కేంద్రాల వద్ద నుండి 200 మీటర్ల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని సీఐ క్రాంతి కుమార్ తెలిపారు. గ్రామాల్లో ప్రజలు గుంపులుగా గుమిగూడవద్దన్నారు. మండలంలోని ఆత్మకూరు, నీరుకుళ్ళ,పెద్దపూర్, అక్కంపేట గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకంగా గుర్తించి ఆయా కేంద్రాల్లో నిఘా నేత్రాలతో పరిరక్షణలో ఓటింగ్ జరుగుతుందని, అ లాగే వెబ్‌కాస్టింగ్ చేయడం జరుగుతుందన్నారు.

మండలంలోని 16 గ్రామాల్లోని 32 పోలింగ్ బూత్‌ల్లో 45 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేప ట్టామని సిఐ తెలిపారు. మండల ప్రజలంతా తమ ఓటుహక్కును వినియోగించుకుని ఎన్నికలు ప్రశాంత వాతావర ణంలో జరిగేలా ప్రజలు పోలీసులకు సహకరించాలని సీఐ కోరారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ-దామెర

మండలంలోని కోగిలవా యిమాజీ సర్పంచ్ గ ట్ల విష్ణు వర్ధన్ రెడ్డి, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అక్బర్, పి ఎస్ ఏ డైరెక్టర్ గుండా చంద్రమోహన్, మాజీ ఎంపీటీసీ మేకల సంపత్, మాజీ ఉపసర్పంచ్ గోల్కొండ సాంబయ్యతో పాటు పలు వురు బీఆర్ఎస్‌ను వీడి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పిసాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో జరు గుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్శితులై కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు.

కృష్ణయ్యపై దాడికి ఖండన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఇటీవల ఆంధ్రప్రదేశ్లో ప్రచారంలో భాగంగా బీసీల ఆత్మగౌరవమైనటు వంటి రాజ్యసభ సభ్యుడు కృష్ణయ్య మీద దాడి జరగడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు పుట్ట భక్తుల ఎమ్మెల్సీ అభ్యర్థి తాటిశెట్టి క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు దాడికి బాధ్యులైన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నిప్పు.. నేలసారానికి ముప్పు





- వరి కుదుళ్లతో సూక్ష్మ పోషకాలు
- కాల్చొద్దంటున్న వ్యవసాయ శాఖ

నవతెలంగాణ-వరంగల్

వరి కోతలు పూర్తవుతున్నాయి. ఎప్పుడూ లేని విధంగా రైతులకు ఈసారి పంట దిగుబడులు రావడంతో అందరూ సంతోషంగా ఉన్నారు. ప్రస్తుతం వరికోతలన్నీ దాదాపుగా యంత్రాలతోనే జరుగుతున్నాయి. వెంటవెంటనే ధాన్యం రాసులు ఇంటికి చేరటం, అమ్మకాలు పూర్తవడం అందరికీ సౌకర్యంగా ఉంటోంది. ఇంతవరకు బాగానే ఉన్నా పొలంలో మిగిలిపోతున్న గడ్డికి, పంటకుదుళ్లకు రైతులు నిప్పు పెడుతున్నారు. ఇదే దుష్పలితాలకు, ప్రమాదాలకు కారణమవుతోంది.

వరికోత యంత్రాలు లేని సమయంలో కూలీలతోనే కోతలు పూర్తిచేసేవారు. మనుషులతో కోతలు చేస్తే భూమి వరకు వరి కుదుళ్ళు కోసేవారు. దీని వల్ల తర్వాత పొలందున్నినా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేది. కానీ ఇప్పుడు యంత్రాలతో వరిని కోయడంతో సగంవరకు మాత్రమే కోత పూర్తవుతుంది. కేవలం పైన ఉన్న కంకి వరకు మాత్రమే యంత్రం కోస్తుంది. మిగతాది మొత్తం పొలంలోనే ఉంటుంది. ఈ సగంవరకు ఉన్న కుదుళ్లకు రైతులు నిప్పు పెట్టి అంటిస్తున్నారు. దీనివల్ల పెనుప్రమాదం సంభవిస్తోంది. వేసవిలో తీవ్రమైన వేడి ఉంటుంది. దానితో పాటు వేడిగాలులు దీస్తుంటాయి. ఎక్కడో ఒకచోట పొలంలో ఉన్న కోసిన వరికి నిప్పుపెడితే అది దావానంలా వ్యాపిస్తోంది. జిల్లాలో ఈ మధ్య కాలంలో చాలామంది రైతులు కోసిన పంటకు నిప్పు పెడుతున్నారు. ఈక్రమంలోనే చెన్నారావుపేట మండలంలో 10 ఎకరాల్లోని మొక్కజొన్న, వరిగడ్డి పూర్తిగా దగ్ధమైంది. రైతులు రాత్రివేళ తగలబెడుతున్నారు. ఇదిమరింత ప్రమాదకరంగా మారుతోంది. ఎక్కువ మంది అవగాహన లేకుండా ఇలా కోసిన పంటకు నిప్పుపెట్టుకుని భూమిలో ఉన్న పోషకాలను నాశనం చేసుకుంటున్నారు.

పొలంలోనే ఉంటే మంచిది....

చైతులు పొలంలో ఉన్న వరి కుదుళ్లకు నిప్పు పెడుతుంటారు. ఈ కుదుళ్ల ఉంటే తిరిగి వెంట వేసుకునే సమయంలో దున్నేందుకు, దుక్కికి కష్టంగా ఉంటుందని పూర్తిగా కాల్చేస్తున్నారు. ఇలా చేస్తే రైతుకు నష్టం జరుగుతుంది. వరి కుదుళ్లకు నిప్పు పెడితే భూమిసారం కోల్పోతుంది. అలాగే ఉంచి దున్నివేస్తే మంచిసారం వస్తుందని. వ్యవసాయాధికారులు తెలిపారు. కుదుళ్లకు నీరుపెట్టి దున్నివేస్తే సూక్ష్మపోషకాలు వృద్ధిచెందుతాయి. భూమిలో మెగ్నీషియం, కాల్షియం, సూక్ష్మజీవులు ఉండి పంటకు మేలు చేస్తుంటాయి. సూక్ష్మజీవుల వృద్ధితో పాటు నత్రజని పెరుగుతుంది. చౌడును త గ్గించి తర్వాతి పంటకు ఉపయోగపడుతుంది. తిరిగిపంట వేసుకున్నప్పుడు వేరు భూమిలోకి వెళ్లటాని కి అవకాశం ఉంటుంది. ఫలితంగా మొక్క బాగా పె రుగుతుంది. అదే నిప్పుపెట్టి కాల్చి వేస్తే అవి మొ త్తం నాశనం అవుతాయని ఆమె తెలి పంటకు మేలు చేసే ఎర్రలు పూర్తిగా చనిపోయే ప్రమాదం ఉం టుందన్నారు. గతంలో చేతితో వరి కోతలు చేసాక ఎవరూ నిప్పు పెట్టుకునేవారు కాదు.

తిరిగి పంట వేసుకున్నా దిగుబడులు వచ్చేవి. ఇప్పుడు పొలులో వరిగడ్డి ఎక్కువగా ఉందని నిప్పు పెట్టుకోవటం వల్ల భూమిలో ఉన్న ప్రతిదీ నశించి పోతుంది. భూమిని దున్నే సమయంలో రైతులకు కొద్దిగా కష్టంగా ఉంటుంది కానీ దానివల్ల భూమిలో సారం పెరగటంతో పాటు దిగుబడులు పెరిగి అంతిమంగా మేలు చేకూర్చి పెడుతుంది. ఈ ప్రయోజనాలు గుర్తించి రైతులెవరూ పొలాల్లో నిప్పు పెట్టకుండా. అలాగే దున్ని ఉంచటం ఎంతో మేలు.

డీటీడీవో ప్రేమలతపై సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట

హన్మకొండ, జనగాం జిల్లా డీటీడీవో ప్రేమలతపై విచారణ చేసి సస్పెండ్ చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వాసు నాయక్ మాట్లాడుతూ డీటీడీవో మూడేండ్లగా పనిచేస్తూ వివిధ గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాల, పోస్ట్ మెట్రిక్ వసతి గహాలలో విధులు నిర్వహిస్తున్న వార్డెన్,వర్కర్స్,కాంటిజెన్స్ ఉద్యోగులను అనేకరకాలుగా ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు.అకారణంగా చిన్నపాటి తప్పిదాలు చూపిస్తూ అదనపు బాధ్యతలు అప్పగించి వారినుంచి డైట్ బిల్లుల నుంచి 20శాతం డబ్బులు వసూళ్లు చేసి కోట్లాదిగా అక్రమంగా సంపాదించారని ఆరోపించారు.

వసతి గృహాల్లో మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఉద్యోగులపై వేధింపులు గురిచేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న డీటీడీవో పై ఉన్నతాధికారులు సమగ్రవిచారణ చేపట్టి సస్పెండ్ చేయాలని లేకపోతే కార్యాలయాన్ని ముట్టడించాల్సి వస్తుందని అన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీకి ముత్తిలింగం నామినేషన్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



పట్టభద్రుల ఎమ్మెల్సీగా హనుమకొండ పట్టణానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్ బూర ముత్తిలింగం నల్గొండ కలెక్టరేట్లో ఆర్ఓ మహేందర్‌జీ కి నామినేషన్ ప త్రాలను అందజేశారు. ఆయన వెంట ప్రేరణ ఫౌండేషన్ చైర్మన్ పి.ఉపేందర్ రెడ్డి, వాకర్స్ అసోసియేషన్ హనుమకొండ, వరంగల్ కార్యదర్శి బూర రామచందర్, రెడ్‌క్రాస్ సొసైటీ మెంబర్ మడేల్ వీరన్న ఉన్నారు. ఈ సందర్భంగా ముత్తిలింగం మాట్లాడుతూ తనను ఆదరించి అభిమానించి పట్టభద్రులు గెలిపిస్తే శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకనవుతానని అన్నారు.

అవోపా ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థులకు సన్మానం



నవతెలంగాణ-జఫర్‌గడ్

2023-24 విద్యాసంవత్సరంలో ఇంటర్, పదవ తరగతిలో మెరిట్ సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులను జఫర్‌గడ్ మండల అవోపా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం మండల కేంద్రంలోని వైశ్య సంఘం హాలులో మెరిట్ విద్యార్థుల అభినందన కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవోపా అధ్యక్షులు అంచూరి సురేష్ మాట్లాడుచూ విద్యార్థుల్లోను, తల్లిదండ్రుల్లోను ఆత్మవిశ్వాసం కలిగించేందుకే ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. మెరిట్ సాధన కోసం విద్యార్థులు వారు చేసిన కృషిని, అదే విధంగా తమ పిల్లల భవిష్యత్ కోసం తాము అనుసరిస్తున్న విధానాల గురించి తల్లిదండ్రులు సభాముఖంగా వివరించారు. పదవ తరగతిలో పట్టూరి రీతిక (9.8), గందె శ్రావ్య (9.8), దొడ్డ నిఖిల్ (9.5), బజ్జూరి శశాంక్ (9.0), పట్టూరి శ్యామల్ (8.0), ఇంటర్‌లో పట్టూరి శ్రీలక్ష్మి (981), పాలకుర్తి అర్చనను (902) అవోపా బృందం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో బెలిదె చందర్, దొడ్డరాజ్ కుమార్, బజ్జూరి మెడికల్ కృష్ణమూర్తి, గందె సోమన్నపట్టూరి కృష్ణ,దొడ్డ రమేష్, బజ్జూరి సంతోష్, పట్టూరి వేణు, అంచూరి యుగంధర్, గందె సీతారాములు, ఇమ్మడి అశోక్, నమఃశివాయ, బోనగిరి శ్రవణ్ కుమార్, కమల, శ్రావ్య, మాధవి, మమత, ఉమ, మాధవి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

నేటి పోలింగ్‌కు సిద్ధం...



- జిల్లాలో 869 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు
- 74 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు గుర్తింపు
- 144 సెక్షన్ అమలు - 12 గుర్తింపు కార్డులతో ఓటు వేయవచ్చు
- పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది
- జిల్లా ఎనికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

















నవతెలంగాణ-జనగామ

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. వరంగల్ భువనగిరి పార్లమెంటు పరిధిలోని స్టేషన్‌ఘన్పూర్, పాలకుర్తి, జనగామ నియోజకవర్గాలలో ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం సాయంత్రం వరకు జిల్లాలోని అన్ని పోలింగ్‌స్టేషనులకు ఎన్నికల నిర్వహణ సిబ్బంది చేరుకున్నారు. వరంగల్, భువనగిరి పార్లమెంట్‌కు గాను జిల్లాలోని స్టేషన్‌ఘన్పూర్, పాలకుర్తి, జనగామ నియోజకవర్గంలలో 7,52,395 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోనున్నారు. వీరిలో మహిళా ఓటర్ల సంఖ్య అధికంగా ఉంది. ఎన్నికల కమిషన్ లెక్కల ప్రకారం జిల్లాలోని ఆయా మండలాలలో 3,81,258 మంది మహిళా ఓటర్లు, 3,71,112 మంది పురుషఓటర్లు,థర్డ్‌జెండర్ 25 మంది ఓటర్లు ఉన్నారు. వీరు భువనగిరి, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థులకు తమ వినియోగించుకోనున్నారు.

ఏర్పాట్లు పూర్తి...

జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో 869 పోలింగ్ స్టేషన్లో ఎన్నికల నిర్వహణకు సరిపడా సిబ్బందిని కేటాయించారు. వరంగల్ పార్లమెంటు పరిధిలోని స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గంలో 35రూట్లకుగాను 35మంది సెక్టోరల్ అధికారులను కేటాయించారు. అలాగే పాలకుర్తి నియోజకవర్గంలో 36 రూట్లకుగాను 36 మంది సెక్టోరల్ అధికారులను కేటాయించారు. అలాగే భువనగిరి పార్లమెంటు పరిధిలోని జనగామ నియోజకవర్గంలో 32 రూట్‌లకు 32 మంది సెక్టోరల్ అధికారులను నియమించారు. అలాగే 869 పోలింగ్ స్టేషన్లలో 869 మంది పిఓలు, సరిపడ సిబ్బంది ఇప్పటికే పోలింగ్ స్టేషన్లకు చేరుకున్నారు. పోలింగ్ ప్రక్రియకు 869 పోలింగ్ కేంద్రాలకు 4,132 మంది అధికారులను కేటాయించారు.పోలింగ్ కేంద్రానికి నలుగురు చొప్పున జనగామ నియోజకవర్గానికి 1324, స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గానికి 1396, పాలకుర్తి నియోజకవర్గం వర్గానికి 1412 పోలింగ్ అధికారులను కేటాయించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు ఈవీఎంల కేటాయింపులోభాగంగా జనగామనియోజకవర్గంలో బ్యాలెట్‌యూనిట్లు 1046, కంట్రోల్ యూనిట్లు 394, వివిప్యాట్లు 395కేటాయించగా స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గంలో బ్యాలెట్‌యూనిట్లు 1120 కంట్రోల్ యూనిట్లు418,వివిప్యాట్లు 423, పాలకుర్తి నియోజకవర్గంలో బ్యాలెట్ యూనిట్లు 1122, కంట్రోల్ యూనిట్లు 420, వివి ప్యాట్లు 422 కేటాయించగా మూడు నియోజకవర్గాలకు కలిపి మొత్తం బ్యాలెట్ యూనిట్లు 3288, కంట్రోల్ యూనిట్లు 1232, వివిపాట్లు 1240 కేటాయించారు. అలాగేమైక్రో అబ్జర్వర్‌లు మొత్తం 62మంది ఉండగా జనగామ నియోజకవర్గానికి 25, ఘనపూర్ నియోజకవర్గానికి 16, పాలకుర్తి నియోజకవర్గం 21 మందిని కేటాయించారు.

144 సెక్షన్ పకడ్బందీ చర్యలు...

ఎన్నికల నిర్వహణ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఇప్పటికే 144 సెక్షన్ అమలు అవుతుంది. శాంతి భద్రతల పరిరక్షణ కోసం జిల్లాలో డీసీపీ సీతారాం ఆధ్వర్యంలో 4 ఏసీపీలు, 10 సిఐలు, 40 మంది ఎస్సైలు, 102 మంది ఏఎస్‌ఐలు, 159 మంది పిసిలు, 172 మంది హోంగార్డ్స్‌తో పాటు ఎస్‌సిటిపిసిలు 350 మంది, 21 సెక్షన్ కమాండర్‌లతో జిల్లాలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

జిల్లాలో 74 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లుగా గుర్తింపు...

జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో 74 పోలింగ్ స్టేషన్లను సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్స్‌గా అధికారులు గుర్తించారు. ఇందులో జనగామ నియోజకవర్గంలో 25, స్టేషన్‌ఘన్పూర్‌లో 16, పాలకుర్తిలో 21 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయి.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి

జిల్లాలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. జిల్లాలోని వరంగల్, భువనగిరి పార్లమెంటు పరిధిలో ఓటు హక్కు కలిగిన వారు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని పారదర్శక ప్రభుత్వ ఏర్పడడానికి దోహదపడాలన్నారు.

ఎన్నికల సామాగ్రి సరిచూసుకోవాలి...

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నిర్వహణకై ఎన్నికల పోలింగ్ అధికారులు స్వీకరిస్తున్న సామాగ్రిని లిస్టు ప్రకారంగా సరిచూసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. ఆదివారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ సామాగ్రి పంపిణీ కొరకు ఏర్పాటు చేసిన జిల్లాలోని జనగామ, స్టేషన్‌ఘన్పూర్, పాలకుర్తి అసెంబ్లీ సెగ్మెంట్ల రిసెప్షన్ సెంటర్లను ఆయా సహాయ రిటర్నింగ్ అధికారులతో కలిసి సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పంపిణీ చేస్తున్న సామాగ్రిని కలెక్టర్ సందర్శించి ప్రత్యక్షంగా పరిశీలించారు. పోలింగ్ నిర్వహించే అధికారులు సామాగ్రిని లిస్టుప్రకారంగా పరిశీలించుకోవాలని లిస్టులో సూచించిన విధంగా ప్రతి ఒక్కటి తప్పనిసరిగా తీసుకుని వెళ్లాలన్నారు. అనంతరం పోలింగ్ అధికారులకు ఏర్పాటుచేసిన భోజన వసతిని పరిశీలించారు. వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేయటం జరిగిందని అధికారులకు తెలిపారు. సకాలంలో ఎన్నికల పోలింగ్ సామాగ్రి స్వీకరణ అనంతరం ఏర్పాటు చేసిన వాహనాలపై పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోలింగ్ నిర్వహణను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్ణీత వ్యవధిలో పోలింగ్ శాతం నివేదికలను అందించాలన్నారు. కలెక్టర్ వెంట జనగామ, పాలకుర్తి, స్టేషన్‌ఘన్పూర్ సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డిఎస్ వెంకన్న, దేవరాయి కొమరయ్య ఎన్నికల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

12 ఫొటో గుర్తింపు కార్డులతో ఓటు వేయవచ్చు

జనగామ కలెక్టరేట్ : ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేకుంటే 12 రకాల ప్రత్యామ్నాయ ఫొటో గుర్తింపుకార్డులలో ఏదో ఒకదానిని చూపించి తమ ఓటు హక్కును వినియోగించుకొనే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వారు ఆధార్ కార్డు, ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ జాబ్ కార్డు, బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ వారిచే జారీ చేసిన పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్పీఆర్ కింద ఆర్జీఐ జారీ చేసిన స్మార్ట్ కార్డు, పాస్ పోర్టు, ఫొటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పీఎస్ యూలు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫొటోతో జారీ చేసిన ఐడీ కార్డు, ప్రత్యేక వైకల్యం ఐడీ కార్డు (యూడీఐడీ) లలో ఏదో ఒకదానితో ఓటు వేయవచ్చని తెలిపారు.పోలింగ్ రోజు (13)న అర్హులైన ప్రతి ఓటరూ తమ ఓటును తప్పనిసరిగా వేయాలని కలెక్టర్ కోరారు.

పోలింగ్ నమోదు సమాచారాన్ని సత్వరమే అందించాలి...

నేడు నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి ఓటింగ్ నమోదు శాతాన్ని సకాలంలో పంపించేందుకు అధికారులు, డాటా నమోదు సిబ్బంది పూర్తి స్థాయిలో అవగాహన పొందాలని జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నేడు నిర్వహించే పోలింగ్ సమాచార నివేదికలు సకాలంలో జిల్లా కేంద్రానికి అందేలా మూడు సెగ్మెంట్లకు సంబంధించి ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు.98-జనగాం, 99-ఘన్పూర్‌స్టేషన్, 100-పాలకుర్తి నియోజకవర్గాలను మూడు బృందాలుగా చేసి ఉదయం 7 గంటల నుండి నిర్వహిస్తున్న పోలింగ్‌ను ప్రతీ రెండు గంటలకు ఒకసారి నివేదికలు అందించేలా శిక్షణ ఇప్పించారు. సెగ్మెంట్ల వారీగా కంప్యూటర్స్‌ని ఏర్పాటు చేసి జిల్లా అధికారులను పర్యవేక్షణ నిమిత్తం నియమించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జెడ్పీ సీఈవో అనిల్ కుమార్, డిఆర్‌డిఓ.మొగులప్ప, ఎస్‌ఐసి రాంప్రసాద్, ఈడియం దుర్గారావు, మూడు నియోజకవర్గాలకు కేటాయించిన జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో రవీందర్, ఎలక్షన్ సెక్షన్ అధికారులు శ్రీనివాస్, శంకర్, సతీష్, డాటా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికలకు సర్వం సిద్ధం

స్టేషన్‌ఘనపూర్ : వరంగల్‌పార్లమెంటు ఎన్నికలనేపథ్యంలో జిల్లాలో మూడు నియోజక వర్గాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ షేక్ రిజ్వానా భాషా తెలిపారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలో పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఈవీఎంలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ నియమావళిని జిల్లా ఎన్నికల పరిశీలన అధికారిగా పరిశీలించారు. ఎన్నికల విధుల్లో సుమారుగా 8వేల ల్లో 8వేల సిబ్బంది ఉన్నట్లు తెలిపారు. ప్రజలందరూ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని, ఎండ తీవ్రత కారణంగా ఎన్నికల సంఘం ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటు వినియోగించుకునేలా వీలు కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ డీఎస్ వెంకన్న, ఈసీపీ టీం శర్మ, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి నియోజకవర్గంలో ఏర్పాట్లు పూర్తి

- ఏఆర్ఓ, జనగామ (రెవెన్యూ) అడిషనల్ కలెక్టర్ బి.రోహిత్ సింగ్





నవతెలంగాణ-తొర్రూరు

వరంగల్ పార్లమెంటు పరిధిలోని పాలకుర్తి నియోజకవర్గంలో 167 ప్రాంతాలలో 296 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఏఆర్ఓ, జనగామ అడిషనల్ కలెక్టర్ బి.రోహిత్ సింగ్ తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలు 21, అందులోని పోలింగ్ స్టేషన్ల సంఖ్య 43 ఉన్నాయని, సెగ్మెంట్ పరిధిలో ఆరు మండలాలు ఉన్నాయని, మొత్తం ఓటర్లు 2,55,514 ఉండగా పురుషులు 1,26,411, స్త్రీలు 1,29,090, ఇతరులు 13 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. ఏడు సెక్టార్లు, 36 రూట్లుగా చేశామని 43 మంది సెక్టార్, రూట్ ఆఫీసర్లను నియమించామని తెలిపారు. 353 మంది పోలింగ్ ఆఫీసర్లు, 353 మంది అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లు, 76 మంది అదనపు పోలింగ్ ఆఫీసర్లను, 25 మంది మైక్రో అబ్జర్వర్లను, 296 మంది బూతు లెవెల్ ఆఫీసర్లను, 29 మంది బూత్ లెవెల్ సూపర్వైజర్‌లను నియమించినట్లు తెలిపారు. పోలింగ్ కోసం 384 సియు, 1116 బియు,415 వీవీప్యాడ్‌లను, 77 బస్సులను, 45కార్లను, 167ఆటోలను, వికలాంగుల కోసం 170 వీల్ చైర్స్, 178 మంది వాలంటీర్లను, 167మంది మొబైల్ ఐచర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 733 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగిచుకున్న ఉద్యోగులు, 252 మంది వృద్ధులు, దివ్యాంగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారని తెలిపారు. 623 మంది ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్‌తో ప్రభుత్వ ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు.ఎన్నికలు సజావుగా జరిగేందుకు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

జీపీల మరమ్మతులు, నిర్వహణకు ఇక్కట్లు..!?

జేబులోంచి కార్యదర్శులు పెట్టుబడి..? - రికవరీ చేసుకోవడం ఎలా..? అని దిగాలు



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రంలో ఒకవైపు ఎన్నికల హడావిడి, మరోవైపు అధికారులు ఎన్నికల విధుల్లో బిజీగా ఉండడంతో గ్రామ పంచాయతీల నిర్వహణను పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు. దీనికి తోడు జీపీ ఖజానా సైతం ఖాళీ కావడంతో, గ్రామ పంచాయతీల నిర్వహణ కోసం పంచాయతీ కార్యదర్శులు తమ జేబులో నుంచి వేలాది రూపాయలు పెట్టుబడి పెడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ ఖాతాలో నిధులు లేక పంచాయతీ కార్యదర్శులు దిక్కుతోచని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. ఈ ఏడాది జనవరి 31న పాలకవర్గం పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించింది. వారిలో చాలా మంది గ్రామాల వైపు కన్నెత్తి చూడలేదని బహిరంగంగానే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా నిధులు లేమి వల్ల మల్టీపర్పస్ వర్కర్లు సైతం నెలలు తరబడి వేతనాలు రాకపోవడంతో పస్తులుంటూ, పనులు ఎలా చేయాలంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పంచాయతీల్లో పాలన అస్తవ్యస్తంగా మారింది. చేసేదేమీలేక పంచాయతీ కార్యదర్శులు చేతులెత్తేస్తున్నారు.

జీపీ నిర్వహణ కోసం కార్యదర్శులు పెట్టుబడి...

సుమారు గత రెండేళ్లుగా నిధులు లేమితో ఆయా గ్రామ పంచాయతీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి జాప్యం వాటిల్లుతుంది. గ్రామ సమస్యలు పరిష్కారమయ్యేదేలా అంటూ సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ,విద్యుత్‌దీపాలు, కరెంట్ బిల్లులు, ట్రాక్టర్ ఈఎంఐ చెల్లింపు వంటి ఖర్చుల కోసం పంచాయతీ కార్యదర్శులు స్వంతంగా పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 2 నుంచి ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. వీరికే గ్రామ పరిపాలన, పర్యవేక్షణ బాధ్యతలను సైతం అప్పగించింది. అంతేగాక కార్యదర్శితో కలిసి చెక్ పవర్ కూడా ఇచ్చారు. 15వ ఆర్థిక సంఘం నిధులు సరిపడా రావడం లేదు. జనరల్ ఫండ్స్‌తో పాటు మిగతా చాలీచాలని నిధులతో పల్లెల్లో పాలన నెట్టుకు రావడం కార్యదర్శులకు తలనొప్పిగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో తాము పెట్టిన పెట్టుబడి ఎప్పుడు..? ఎలా..? తీసుకోవాలని కార్యదర్శులు దిగాలు చెందుతున్నారు.

పోలింగ్ కేంద్రాలకు మౌలిక వసతుల కల్పన

'నవతెలంగాణ' వార్తకు స్పందన



నవతెలంగాణ-మరిపెడ

పోలింగ్ కేంద్రాలకు అధికారులు ఎట్టకేలకు మౌలిక వసతులను కల్పించారు. గతనెల 13న '**నవతెలంగాణ**'లో పోలింగ్ కేంద్రాలకు కనీస సౌకర్యాలు కరువు,.. మోడల్ కేంద్రాల్లో కానరాని వసతులు, వార్త కథనంపై ఎన్నికల అధికారులు స్పందించారు. ఈ మేరకు మరిపెడ మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో 221, 222 మోడల్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల పరిశీలకులు ప్రత్యేకంగా తనిఖీ చేసి వసతులను పరిశీలించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలకు సకల సౌకర్యాలు కల్పించారు. మరుగుదొడ్లకు వాటర్ సౌకర్యం, డోర్లు, వెబ్‌కాస్ట్ సీసీ కెమెరాలు, దివ్యాంగుల కోసం వీల్‌చైర్స్ ఏర్పాటు చేశారు. ఒక్క వార్తతో సకల సౌకర్యాలు కల్పించినందుకు ఓటర్లు '**నవతెలంగాణ**'ను అభినందించారు.

పోలింగ్ కేంద్రాల వద్ద హెల్త్ సెంటర్లు

- డీఎంహెచ్‌వో కళావతి బాయి



నవతెలంగాణ-మరిపెడ

లోక్ సభ ఎన్నికలు నేడు జరుగనున్న నేపథ్యంలో ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు మహబూబాబాద్ డీఎంహెచ్వో డాక్టర్ కళావతి బాయి తెలిపారు. ఆదివారం ఆమె మరిపెడలోని ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. సోమవారం జరిగే ఎలక్షన్స్‌లో జిల్లా, ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రవి, డాక్టర్ స్వామి, ఏఎన్ఎం శ్రీదేవి, ఆశాలు శారదా, శ్రీజ పాల్గొన్నారు.

ప్రజలు ప్రశాంతంగా ఓటింగ్‌కు హాజరవ్వాలి





- లోక్‌సభ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి - పటిష్ట నిఘా
- అదనపు కలెక్టర్ డేవిడ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

నవతెలంగాణ-మహబూబాబాద్

రేపు జరగనున్న లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు. పోలింగ్ సిబ్బందిని తరలించే వాహనాలకు జీపీఎస్ అనుసంధానంతో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ప్రలోభాలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించి పోలింగ్ శాతం పెంచాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశామన్నారుఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ స్వయంగా పరిశీలించారు.మహబూబాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్‌కు చెందినవి తెలంగాణ సాంఘీక సంక్షేమ జూనియర్ (బాలికల) కళాశాలలో, డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గంనకు చెందినవి సెయింట్ అగస్టీన్ హైస్కూల్ మరిపెడ కేంద్రంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను ప్రశాంతంగా జరిగిందన్నారు. వివిధ శాఖల నోడల్ అధికారులు సిబ్బంది ముఖ్య ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాల్సినదిగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల కంట్రోల్ రూంను పరిశీలించారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించుటకు ప్రతి పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించి పోలింగ్‌లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్‌లోని అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో డోర్నకల్, మహబూబాబాద్,నర్సంపేట నియోజక వర్గాలలో పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పినపాక, ఇల్లందు, భద్రాచలం, ములుగు నియోజక వర్గంలో పోలింగ్ సమయాన్ని ఉదయం 7 నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (ఈసీ) ఉత్తర్వులను పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల ఏర్పాటు అలాగే దివ్యంగా ఓటర్లకు ర్యాంప్, ట్రై సైకిల్ ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ఎన్నికల సామాగ్రి తరలింపు ప్రక్రియలో అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ లెనిన్ వత్సల్ టోప్పో, ఆర్డీవో అలివేలు, జడ్పీ సిఇఓ నర్మద, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్‌స్వీప్ నోడల్ అధికారి, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి మారియన్న, సంబంధిత నోడల్ అధికారులు, పిఓలు, ఏపీవోలు, ఓపిఓలు తదితరుల సమక్షంలో పోలింగ్ సామాగ్రి తరలింపు జరిగింది.



సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలు : ఎస్పీ

ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా మహబూబాబాద్ జిల్లా పరిధిలో 3000 పైచిలుకు మందితో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాటు చేస్తున్నామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద సాయుధ బలగాలను మోహరిస్తామన్నారు. ఇప్పటికే స్థానిక పోలీసు సిబ్బంది, శిక్షణ పొందుతున్న ట్రైనీ సిబ్బందితో పాటు కంపెనీల కేంద్ర బలగాలు, ఇతర బలగాలు భద్రతా కోసం విధుల్లో పాల్గొంటున్నాయని అన్నారు. జిల్లా నుండి 750 పోలీస్ సిబ్బంది ఎన్నికల బందోబస్తులో పాల్గొంటారని వివరించారు. ఎన్నికల నియమావళి అమలును పక్కాగా పరిశీలించేందుకు 18 క్యూఆర్‌టీ, 95 మొబైల్ పార్టీ బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఇప్పటి వరకు పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో రూ. 8,709,840 నగదు, రూ.9,11,8107 విలువ చేసే మద్యం, రూ.11,04,150 విలువ చేసే గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందని వివరించారు. 18 తుపాకులను డిపాజిట్ చేశారని, మిగితావి బ్యాంకుల భద్రతా సిబ్బందికి మినహాయింపు ఇవ్వడం జరిగిందన్నారు. కాగా, పోలింగ్‌ను పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం నిబంధనలను పాటించాలని స్పష్టం చేశారు. బల్క్ ఎస్ఎంఎస్‌లు, వాయిస్ మెస్సేజ్‌లు, రికార్డెడ్ వాయిస్‌లు పంపడం, బాణాసంచా కాల్చడం నిషేధమని, స్థానికేతరులు తమతమ ప్రాంతాలకు వెళ్లిపోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బంది, ఓటర్లు మినహా ఇతరులెవరూలోనికి వెళ్లకూడదని, అభ్యర్థులు, ఏజెంట్లు కూడా నిబంధనలను పాటించాలని, సెల్ ఫోన్లు లోనికి అనుమతించబడవని సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.జిల్లాలో శాంతి భద్రతలకు సంబందించి ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పోలింగ్ స్టేషన్ దగ్గరలో ఉన్న 100 మీటర్స్ లైన్స్ దాటి ఎవ్వరు లోపలికి రావద్దని, ఎవరైనా ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోబాలకు గురి చేసినట్లు సమాచారం తెలిస్తే వెంటనే సీవిజిల్ ఆప్‌లో కానీ,డయల్ 100కి కానీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ వారికి కానీ సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. కావున ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ ప్రజలను కోరారు.



మరిపెడ : లోక్‌సభ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రజలు ప్రశాంతంగా ఓటింగ్‌లో పాల్గొని ఓటును సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ డేవిడ్ కోరారు. ఆదివారం డోర్నకల్ నియోజకవర్గానికి సంబంధించి పోలింగ్ సామాగ్రిని బూత్, రూట్ అధికారులకు ఎలాట్ చేయటం జరిగింది. డోర్నకల్ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 1264 పోలింగ్ సిబ్బందిని కేటాయించగా, అందులో పీవోలు 316, ఏపీఓ316, ఓపీఓలు 412 ఉన్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని, సమస్యాత్మకమైన 19 కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లను కూడా ఏర్పాటు చేయటం జరుగుతుందని ఆయా కేంద్రాల్లో బయట కూడా వెబ్ కాస్టింగ్ పెట్టడం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. పోలింగ్ ముగిశాక టీఎస్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల మహబూబాబాద్‌లో సామాగ్రి తిరిగి తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఉంటుందని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు విధిగా ఓటు వేయాలని కోరారు. ఆయన వెంట డోర్నకల్ ఎన్నికల అధికారి, ఆర్డీవో నర్సింహారావు, మరిపెడ తహసీల్దార్ సైదులు, ఆర్ఐ నంద ఉన్నారు.

పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు. ఆదివారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని సెయింట్ ఆగస్టేయిన్ పాఠశాలలోని పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించారు. అనంతరం ఆయా కేంద్రాలకు సిబ్బందిని ఎలాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందికి తెలియజేశారు. ఎవరికి కేటాయించిన విధులను వారు బాధ్యతగా నిర్వర్తించి పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు కృషి చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది ఓటు వేయడానికి వచ్చే ప్రతీ ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని తెలిపారు. ఒక్కొక అసెంబ్లీ నియోజక వర్గానికి పోలీస్ నోడల్ అధికారులు ఉంటారని అవసరమైతే సమస్యను బట్టి వారికి కూడ సమచారం అందించాలని ఆదేశించారు. ఆయన వెంట అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, తొర్రుర్ డీఎస్పీ సురేష్, సీఐ హతిరాం నాయక్, మరిపెడ ఎస్‌హెచ్‌వో షేక్ తాహెర్ బాబా, ఎస్ఐలు గంద్ర సంతోష్, విజయ్ రామ్, ఝాన్సీ, సిబ్బంది ఉన్నారు.





ఎన్నికలకు సర్వం సిద్ధం : తహశీల్దార్ మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్

పెద్దవంగర : ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తహశీల్దార్ మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్ తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆదివారం వారు సందర్శించి మాట్లాడారు. నేడు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఎన్నికలు జరుగుతాయన్నారు. ఇప్పటికే మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకున్నారని పేర్కొన్నారు. మండలంలో మొత్తం 24,589 మంది ఓటర్లు ఉన్నారని, వీరి కోసం 31 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎండ వేడి లేకుండా టెంట్లు, తాగునీరు కల్పించామన్నారు. అంగవైకల్యం ఉన్న ఓటర్లకు పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్ సదుపాయం కల్పించినట్లు తెలిపారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా, స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు.

నేడే 'ఓట్ల' పండుగ

- పైసల కోసం జనం పడి గాపులు - లీడర్లకు ఫోన్ మీద ఫోన్లు
- ఫోన్ స్విచ్ ఆఫ్ చేసిన నేతలు - అజ్ఞాతంలో 'నాయక్'లు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో సుమారు 15 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. కనీసం ఓటుకు రూ.500 ఇచ్చిన 75 కోట్ల రూపాయల అవసరం పడతాయి. అయితే అభ్యర్థులు రూ. 100, 200 పంచుతామని ప్రయత్నం చేసినప్పటికీ కిందిస్థాయి నేత లు పంపడానికి ముందుకు రాలేదు. ఇప్పటికే గత మూడు రోజులుగా ఒక్కొక్క పోలింగ్ బూతుకు రూ.5000 రూపాయలు చొప్పున ఇచ్చి ప్రచారం నిర్వహించారు. ఆ లెక్కన అభ్యర్థులకు బాగానే తడిసి మోపమైంది. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో బరిలో ఉన్న ముగ్గురు ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రధానంగా ఎన్నికలు వన్ సైడ్‌గా కనిపించడంతోనే నాయకులు డబ్బులు తీయడం లేదనే ప్రచారం కూడా ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి బలంగా వీస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు తాము డబ్బులు పంచినా పంచకపోయినా గెలుస్తామని ధీమాలో ఉండి డబ్బులు పంచడం లేదు. అలాగే బీఆర్ఎస్ అభ్యర్థులు ఎన్ని డబ్బులు పంపిన తమకు ప్రజలు ఓట్లు వేస్తారని గ్యారంటీ లేనందున అసలు డబ్బులు ఎందుకు పంచాలి ఓడిపోయే అభ్యర్థులను ఉన్న కాస్త డబ్బులు ఎందుకు పోగొట్టుకోవాలి అని ఆలోచనతో ఉన్నట్టు తెలుస్తుంది. ఇకపోతే బీజేపీ అభ్యర్థులు అడ్రస్ లేదు. ఎక్కడ ప్రచారం చేశారో తెలియని పరిస్థితి ఉంది. ఈ క్రమంలో గత అసెంబ్లీ ఎన్నికలు మాదిరిగానే డబ్బులు పంచుతారని ఆశతో వివిధప్రాంతాల నుంచి వలస



వచ్చిన ప్రజలు ఇంటికి చేరిన ప్రజలు నాకు తొవ్వ ఖర్చులు కూడా గిట్టుబాటు కావడం లేదని వాపోతున్నారు.మహబూబాబాద్ పట్టణంలో ప్రజలు ఓట్ల డబ్బులు పంచుతారని ఎటు పోకుండా ఇంటికి వస్తే గడపల వద్ద పోలి చిట్టీలు పట్టుకొని పడిగాపులు కాయడం కనిపించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మహబూబాబాద్ నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాలలో డబ్బులు పంచ లేకున్నప్పటికీ అత్యధిక మెజారిటీతో గెలుపొందారు.బీఆర్ఎస్ నాయకులుభారీ మొత్తంలో డబ్బులు ఖర్చు చేసినప్పటికీ ఈవీఎంలలో ఓట్లు పడలేదు. అయితే బీఆర్ఎస్ నాయకులు పంచిన డబ్బులు ఓటర్లకు చేరలేదని అపోహ కూడా ఉంది. గత బీఆర్ఎస్ ఎన్నికల్లో భారీగా సంపాదించుకున్న బీఆర్ఎస్ అభ్యర్థులు ఓటుకు 3నుంచి5 వేల రూపాయల వరకు పంచుతారని ప్రజలు ఆశగా ఎదురు చూశారు.కానీతీరా కొన్ని ప్రాంతాల్లో రూ.500, మరికొన్ని ప్రాంతాల్లో వెయ్యి రూపాయలు మాత్రమే పంచడంతో ప్రజలు ఆ కోపంతో పోయి కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి వచ్చినట్టు తెలుస్తుంది. ఈ క్రమంలో చివరి రోజు డబ్బుల కోసం నాయకులు ఫోన్ చేయడంతో పోటీ చేసే అభ్యర్థులు ఫోన్ స్విచాఫ్ చేసి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. వారి కుటుంబ సభ్యులు కూడా కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో లేకుండా పోయారు. పోలింగ్ బూత్‌లో ఉండాల్సిన ఏజెంట్లకు డబ్బులు పంపిణీ విషయంలో వివిధ పార్టీలలో రభస కూడా జరిగింది. పోలింగ్ ఏజెంట్లకు కూడా కొన్ని ప్రాంతాలలో డబ్బులు ఇవ్వలేని పరిస్థితి నెలకొనడంతో అయ్య పార్టీలలో తీవ్ర అసహనం నెలకొంది. ఆదివారం సాయంత్రం వరకు డబ్బులు వస్తాయని ఎదురు చూసిన ప్రజలకు నిరాశ ఎదురు కావడంతో వారు పోల్ చిట్టీలు పట్టుకొని నాయకుల ఇంటికి వెళ్లడం కనిపించింది. ఆ నాయకులు అందుబాటులో లేకపోవడంతో వారి ఇంటి ముందు పడిగాపులు కాశారు.ఈ పరిస్థితుల్లో సోమవారం జరిగే ఎన్నికలు ఎండల పరిస్థితులు నేపథ్యంలో ప్రజల్లో ఉన్న అసహనం నేపథ్యంలో ఓటింగ్ శాతం భారీగా తగ్గుతుందని అంచనా వేస్తున్నారు.

మాతృ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్

అమ్మ త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని.. అమ్మ అందించే ప్రేమకు వెలకట్టలేనిదని విద్యుత్ శాఖ డీఈ బి. సునీత దేవి, మానుకోట వాకర్స్ కాఫీ క్లబ్ మహిళా విభాగం సభ్యురాలు బానోతు శారద వీరన్న అన్నారు. ఆదివారం వాకర్స్ కాఫీక్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు మాతృమూర్తులైన మహిళా వాకర్స్‌ను ఘనంగా సన్మానించారు. సన్మానగ్రహీతలైన సునీతదేవి, శారదవీరన్నలు మాట్లాడుతూ భూదేవికి ఉన్న ఓర్పు అమ్మలకు ఉంటుందని వివరించారు. ఆడపిల్లలపై ఎలాంటి వివక్షత చూపకుండా వారి పురోభివృద్ధికి మనమంతా పాటుపడాలని పిలుపు నిచ్చారు. చౌడవరపు సువర్ణ మాతృమూర్తులను కీర్తిస్తూ చదివిన కవిత ఎంతగానో ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో భాగంగా వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న మాతృమూర్తి భోనగిరి సీతారత్నంను సత్కరించి వారి ఆశీస్సులు తీసుకున్నారు.సన్మానం పొందినవారిలో వంగ జమున, పమ్మి ఆశ, వి.వసంత, ఆర్.నిర్మల, నల్సాని రమాదేవి, గుడిపూడి నిర్మల, కటకం మాధవి, సోమ సుమస్వప్న, ఉల్లోజు కవిత, నరెడ్ల ఉమాదేవి, పరకాల లక్ష్మీ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ కాఫీక్లబ్ బాద్యులు చౌడవరపు సుధాకర్, డాక్టర్ బానేత్ వీరన్న, వంగ రామన్న, భోనగిరి గంగాధర్ నాథ్, ఎర్రబెల్లి దేవేందర్ రావు, బవిరిశెట్టి నాగేశ్వర రావు, చిదిరాల శరత్ కుమార్, మాలె హేమచందర్, కొల్లూరి రవికుమార్, ఆకుల శ్రీకాంత్, ఆరీఫ్, నరెడ్ల రమేష్‌లతో పాటు ఉషోదయ వాకర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.




మర్రిచెట్టు ఆకుపై మాతృమూర్తి చిత్రం

నవతెలంగాణ-గార్ల



మాతృ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల కేంద్రానికి చెందిన ఎట్టి రామ దోర అనే కళాకారుడు మర్రిచెట్టు ఆకుపై చిన్నారిని తల్లి ప్రేమతో ఎత్తుకున్న చిత్రాన్ని గీసి పలువురు ప్రశంసలు అందుకున్నారు.గతంలో అనేక సార్లు మర్రి, రాగి ఆకులపై, చాక్ పీస్‌లపై వివిధ ఆకృతులలో పలు రకాలైన చిత్రాలు బొమ్మలు గీసి కళల పై తన అభిమానాన్ని వ్యక్తం చేశారు.

శ్రీధర్ రెడ్డిని కలిసిన బలరాం నాయక్



నవతెలంగాణ-మరిపెడ

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో ప్రముఖ కాంట్రాక్టర్ కొంపెల్లి శ్రీధర్ రెడ్డిని తన ఫామ్ హౌస్‌లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత ఖాళీ సమయంలో శ్రీధర్ రెడ్డిని కలిసి కొంతసేపు విశ్రాంతి తీసుకున్నారు. శ్రీధర్ రెడ్డిని కలవడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. వారి వెంట కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి, జిల్లా నాయకులు నూకల శ్రీ రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

సెలవుల్లో బడులకు భద్రత ఎట్లా..?

- విలువైన సామాగ్రికి దిక్కెవరు
- తాత్కాలిక వాచ్‌మెన్ నియామకంపై సందిగ్ధత

నవతెలంగాణ-తొర్రూరు

ప్రభుత్వ పాఠశాలల్లో విలువైన సామాగ్రికి భద్రత కరువైంది. వాచ్‌మెన్‌లో లేకపోవడంతో రక్షణ లేకుండా పోతోంది. ఏప్రిల్ 24 నుండి వేసవి సెలవులు మొదలై జూన్ 12న పాఠశాలల పున:ప్రారంభం కానున్నాయి. ఒకటి రెండు రోజులు సెలవులు వస్తేనే పాఠశాలల్లో ఆకతాయిల చేష్టలతో విలువైన వస్తువులు ధ్వంసం అవుతున్నాయి. ఇక వేసవి సెలవుల్లో పాఠశాలల రక్షణ ఎలా అనేది ప్రశ్నార్థకంగా మారింది. మన ఊరు-మనబడి, పట్టణ ప్రాంతాల్లో మనబస్తీ-మనబడి కార్యక్రమం కింద తొర్రూరు మండలంలో 28పాఠశాలల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఆధునిక హంగులతో మరుగుదొడ్లు, రన్నింగ్ వాటర్ సిస్టం, డ్రింకింగ్ వాటర్ సిస్టం, సోలార్ సిస్టం, డైనింగ్ హాల్స్, ఫర్నీచర్, డ్యూయల్ డెస్క్‌లు, డిజిటల్ బోర్డులు వంటి అత్యాధునిక సౌకర్యాలు సమకూర్చుకున్నారు. మండలంలో 9 హైస్కూల్లు, నాలుగు యూపీఎస్, 39 ప్రాథమిక పాఠశాలలు ఉండగా తొర్రూరు, మాటేడు హై స్కూల్‌లలో నైట్ వాచ్‌మెన్ పనిచేస్తున్నారు. చర్లపాలెం, గుర్తూరు హైస్కూల్‌లలో పోస్టులు మంజూరు అయి ఖాళీగా ఉన్నాయి. ఈ ఏడాది తాత్కాలిక వాచ్‌మెన్‌ల ఏర్పాటుపై ఎటు తేల్చకపోవడంతో పాఠశాలల రక్షణ ప్రశ్నార్థకంగా మారింది. మండలంలోని 9 హైస్కూల్లల్లో ఒకొక హైస్కూల్లో 15 లక్షల విలువ చేసే మూడు డిజిటల్ బోర్డులు, కంప్యూటర్లు ఉన్నాయి. ఇక నాలుగు హైస్కూలలో ఒక్కొక్క డిజిటల్ బోర్డు ఉన్నాయి. ప్రతి ప్రాథమిక పాఠశాలలో బియ్యం, టీవీలు ఉన్నాయి. నైట్ వాచ్‌మెన్ లేకపోవడంతో గత సంవత్సరం చర్లపాలెం హైస్కూల్లో గుర్తుతెలియని వ్యక్తులు కంప్యూటర్ ఎత్తుకుపోయారు. ప్రాథమిక పాఠశాలలో బియ్యం దొంగతనాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి.



గత ఏడాది ఇలా..!

పాఠశాలల నిర్వహణ కమిటీ ద్వారా డే అండ్ నైట్ వాచ్ మెన్లను ఏర్పాటు చేసుకున్నారు. గత పనితీరు, పూర్వాపరాలు, ట్రాక్ రికార్డు ఆధారంగా కాపలాదారున్ని తాత్కాలిక పద్ధతిన విధుల్లోకి తీసుకున్నారు. నెలకు 5000 రూపాయల వరకు గౌరవ వేతనం చెల్లించినట్లు సమాచారం. వాచ్‌మెన్ పగలు, రాత్రి కాపలాతో పాటు డ్యూయల్ డేస్కులు, డ్రింకింగ్ సోలార్ ఫ్యాన్స్‌తో పాటు మొక్కలకు నీరు పెట్టాలని సూచించారు. పాఠశాల ఆవరణలో క్రమం తప్పకుండా శుభ్రం చేయడం అనధికార వ్యక్తులు ప్రవేశించకుండా బాధ్యతలు అప్పగించారు.

ఆదేశాలు రాలేదు :

జె.లక్ష్మీనారాయణ, హెచ్ఎం, జెడ్పీహెచ్ఎస్ తొర్రూరు



సెలవుల్లో తాత్కాలిక వాచ్‌మెన్‌ల నియామకంపై ఇంకా ఆదేశాలు రాలేదు. ప్రభుత్వం, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపట్టేందుకు వేచి చూస్తున్నాం.

వాచ్‌మెన్ నియమించాలి : మహంకాళి బుచ్చయ్య, హెచ్ఎం, జెడ్పీహెచ్ఎస్ చర్లపాలెం, తొర్రూరు



ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో, ఉన్నత పాఠశాలల్లో, జిల్లా పరిషత్ హై స్కూల్‌లలో ఉన్న విలువైన సామాగ్రిని రక్షించుకోవడం కోసం ప్రభుత్వం వాచ్‌మెన్‌లను నియమించాలి. గత సంవత్సరం చర్లపాలెం హైస్కూల్లో దొంగలు పడి కంప్యూటరు ఎత్తుకుపోయారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన బియ్యం దొంగిలించబడ్డాయి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రతి పాఠశాలకు ప్రభుత్వం వాచ్‌మెన్, సర్వీస్ పర్సన్‌ను గాని నియమించాల్సిన అవసరం ఉంది. అప్పుడే ప్రభుత్వ పాఠశాలలకు రక్షణ ఉంటుంది.

నవతెలంగాణ 5
నమస్త తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
సోమవారం మే 13, 2024 www.navatelangana.com

షాట్‌సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని నాచారం గ్రామ పంచాయతీ పరిధిలోగల మల్లయ్యపల్లిలో ఆదివారం షాట్ సర్క్యూట్‌తో ఎడ్ల లక్ష్మీ నర్సమ్మకు చెందిన పూరిల్లు దగ్ధమైంది. దీంతో రూ.2 లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్టు బాధి తురాలు బోరున విలపించింది. సాయంత్రం గాలి దుమారం రావడంతో చెట్ల కొమ్మలు తీగలకు తగిలి షాట్ సర్క్యూట్ అయి మంటలు చెలరేగి పురిల్లు దగ్ధమైంది. ఈ విషయం తెలుకున్న యూత్ కాంగ్రెస్ నాయకులు కన్నూరి అశోక్, దొగ్గెల సంపత్, ఎడ్ల భాస్కర్ గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్‌తో మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది.బాధితురాలిని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నారు.

ఆకట్టుకుంటున్న ఆదర్శ పోలింగ్ కేంద్రం

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని పస్రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆదర్శ పోలింగ్ కేంద్రం అందరినీ ఆకట్టు కుంటుంది. గేటు వద్ద ఏర్పాటు చేసిన స్వాగత తోరణం మామిడి ఆకులు, కొబ్బరి మట్టలు, అరటి చెట్లతో రంగురంగుల పూలతో అందంగా అలంక రించారు. అంతే కాక ఓటరు ఓటింగ్ కేం ద్రంలోకి ప్రవేశ ద్వారం వద్ద కూడా డిజైనింగ్ చేసి పెట్టారు. ఓటర్ల తాగునీటి కోసం దాబా తరహాలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యదర్శి శరత్‌బాబు అన్ని వసతులతో కూడిన పోలింగ్ కేంద్రాన్ని అలంకరించారు. కొద్దిరోజుల క్రితం డిపిఓ శ్రీనివాస్ పస్రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని మోడల్ పోలింగ్ కేంద్రంగా ప్రకటించిన నేపథ్యంలో అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నట్టు శరత్ బాబు పేర్కొన్నారు.

పోలింగ్‌కు సర్వం సిద్ధం

జిల్లా వ్యాప్తంగా 317 పోలింగ్ కేంద్రాలు

భూపాలపల్లి నియోజకవర్గంలో 276752 మంది ఓటర్లు..

ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

నవతెలంగాణ-భూపాలపల్లి

నేడు జరగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 8మండలాలలో 317 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.

నియోజకవర్గంలో 276752 మంది ఓటర్లు

భూపాలపల్లి నియోజకవర్గంలో 276752 ఓటర్లు ఉన్నారు. ఇందులో 140238 మంది మహిళా ఓటర్లు, 136507మంది పురుష ఓటర్లు,7 థర్డ్ జండర్లు,194 సర్వీస్ ఓటర్లు ఉన్నారు.

62 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు..

అందులో 62 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, 7 మావోయిస్టు ప్రభావిత ప్రాంత పోలింగ్ కేంద్రాలుగా అధికారులు గుర్తించారు. అట్టి పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, సిసి కెమెరాలు ద్వారా ఓటింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించనున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర బలగాలతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



ఉచిత రవాణా సౌకర్యం...

వృద్ధులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ నడవడానికి ఇబ్బంది పడే ఓటర్ల కొరకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించామని అన్నారు. అలాంటి వారికి సహయతగా అంగన్ వాడి సిబ్బందిని నియమించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలైన మంచినీరు, విద్యుత్, లైట్లు, మరుగు దొడ్లు, వీల్ చైర్స్‌ను, ఏర్పాటు చేశామన్నారు. 99 శాతం ఓటరు సమాచార స్లిప్ లను పంపిణి చేశారు. అలాగే ఓటరు గైడ్ కూడా అందించినట్లు. ఓటరు గైడ్ లో పోలింగ్ కేంద్రం వివరాలు సమగ్రంగా తెలిపారు.

పటిష్టమైన బందోబస్తు...

మూడు సీఆర్‌పీఎఫ్ కంపెనీ బలగాలు ద్వారా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సారి 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున మూడు బి.యు లు ఎర్పాటు చేశారు. 62 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను 26 లొకేషన్స్ గా విభజించి 28 మంది మైక్రో ఆఫీసర్ల పర్యవేక్షణలో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు ఏర్పాటు చేశారు. పిఓలు, ఏపిఓ లు, ఒపిఓలు మొత్తం 1610 మంది సిబ్బంది పోలింగ్ విధుల్లో పాల్గొంటారు.

నియమ నిబంధనలు పాటించాలి

ఓటర్లు ఓటరు స్లిప్‌తో పాటు ఓటరుకార్డు లేదా ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల్లో ఒకటి వెంట తెచ్చుకోవాలి. పోలింగ్ స్టేషన్ లోకి సెల్ ఫోన్ కు అనుమతి లేదు. ఎస్ ఎస్ టి, వి ఎస్ టి టీమ్స్ నిరంతర 24 గంటలు నిరాటంకంగా పర్యవేక్షణ జరుగుతుంది. తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన మన జిల్లాలో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు మాత్రమే పోలింగ్ ప్రక్రియ జరుగుతుందని ఓటర్లు సకాలంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. సాయంత్రం 4 గంటలు దాటిన తదుపరి పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగానికి ఓటర్లు వేచియున్నట్లయితే చివరి నుండి మొదటి వరకు క్రమ సంఖ్యను కేటాయిస్తూ స్లిప్పులు జారీచేసి ఓటు హక్కు వినియోగానికి అవకాశం కల్పిస్తామని అధికారులు తెలిపారు.

పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి

కలెక్టర్, ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి

307 కేంద్రాల్లో పోలింగ్ నిర్వహణ

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు

ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిశీలన

నవతెలంగాణ-ములుగు



లోక్‌సభ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి అధికారులను సూచించారు. ఆదివారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోని ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వుపోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే 13 న పార్లమెంట్ ఎన్నికలు ములుగు అసెంబ్లీ సెగ్మెంట్‌లో ప్రశాంత వాతా వరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వీవీ ప్యాట్స్ లను సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను భద్రంగా తీసుకొని అప్రమత్తంగా వెళ్లాలని సూచించారు. మెటీరియల్స్ సరి చూసుకోవాలని సూచించారు.పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ఈవీఎంలు తరలించే వాహనాలకు జీపిఎస్ అనుసంధానం చేశామని, పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య ఈవీఎంలను పోలింగ్ కేంద్రాలకు తరలిస్తున్నామని చెప్పారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఈవీఎంలు మహబూ బాబాద్ జిల్లాకు తరలించబడుతాయని తెలిపారు. ఈవీఎంలను పరిశీలించి సిబ్బందితోనూ మాట్లా డారు. పోలింగ్ కు సంబంధించి వివరాలు అడిగి తెలు సుకున్నారు. జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహ రించామని తెలిపారు. జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ చిత్రా మిశ్రా, అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని పి.శ్రీజ, ఆర్డీ ఓ కే. సత్యపాల్ రెడ్డి, డిఆర్‌డిఓ శ్రీనివాస్ కుమార్, సంభందిత అధికారులు పాల్గొన్నారు.



కారు మబ్బులు.. రైతుల గుండెల్లో గుబులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కమ్ముకొస్తున్న కారు మబ్బులతో రైతుల గుండెల్లో గుబులు వస్తుంది. ఆరుగాలం కష్టించి సాగు చేసిన పంట చేతికొచ్చే సమయంలో రెండ్రోజుల క్రితం కురిసిన అకాల వర్షాలతో రైతుల ఆశలు నీళ్లయ్యాయి. నాలుగు రోజులుగా కమ్ముకొస్తున్న మేఘాలను చూసి రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పలు చోట్ల స్వల్పంగా వర్షాలు పడుతుండటంతో రైతులు ధాన్యాన్ని కుప్పలు చేస్తూ కవర్లు కప్పుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అకాల వర్షాలతో రైతుల్లో ఆందోళన తీవ్రమైంది. ధాన్యం బస్తాలు నింపి కాంటా పెట్టడానికి సిద్ధంగా ఉండగా అకాల వర్షంతో తడవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తడిసిన,రంగు మారిన ధాన్యం కొత లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి భరోసా ఇవ్వాలని రైతు సంఘం నాయకుడు అక్కల బాపుయాదవ్ కోరుతున్నారు.కొన్ని ప్రాంతాల్లో కోతకు వచ్చిన వరి పొలాలు గాలివాన బీభత్సంతో నేలకొరిగాయి. ఇప్పటికైనా ప్రభుత్వాలు మద్దతు ధరతో ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని పలువురు రైతులు కోరుతున్నారు.



ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్

మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నజర్

నవతెలంగాణ-ములుగు

పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో పగడ్బందీ చర్యలు చేపట్టినట్టు ములుగు ఎస్పీ డాక్టర్ శబరీష్ తెలిపారు. ఆదివారం ఈవీఎంలను పంపిణీ కేంద్రం నుండి జిల్లాలో గల అన్ని పోలింగ్ కేంద్రాలకు భారీ భద్రత మధ్య తరలించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలలో భారీ మొత్తంలో కేంద్ర ఆర్మ్‌డ్ బలగాలు స్పెషల్ పార్టీ పోలీసుల ద్వారా భారీ భద్రత విధించామని, ఎన్నికలకు ఆటంకం కలగకుండా ఇప్పటికే అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.



మృతదేహానికి ఎమ్మెల్యే సత్తెన్న నివాళి

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కర్కపల్లి సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు పొట్ల నగేష్ తండ్రి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మతిచెందగా ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పార్థవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

నివాళులర్పించిన మాజీ స్పీకర్ సిరికొండ

మండలంలోని కర్కపల్లి సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పొట్ల నగేష్ తండ్రి మాజీ ఉపసర్పంచ్ పొట్ల వెంకటేశ్వరరావు అనారోగ్యంతో మతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి హాజరై వెంకటేశ్వరరావు పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

వెయ్యి మంది పోలీసులతో భద్రతా చర్యలు

మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా

భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి



నిర్భయంగా ఓటు హక్కును వినియో గించు కోవాలని, లోక్‌సభ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు ఆదివారం ఆయన విలేకరులతో మాటా ్లడుతూ జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతా వరణంలో ఎన్నికలు జరిగేలా ఇతర శాఖల సమన్వయంతో కలిసి పని చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. 1000 మంది జిల్లా, టి ఎస్ ఎస్ పి , శిక్షణ కానిస్టేబుళ్లు)మరియు కేంద్ర (3 కంపేనీల సిఆర్పిఎఫ్, బిఎస్ఎఫ్ బలగాల) పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు, రూట్ మొబైల్స్, క్విక్ రియాక్షన్ టీమ్స్ , స్ట్రయికింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్ లతో పకడ్బందీగా భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. ఎలాంటి భయం లేకుండా ఓటు ఉన్న ప్రతి ఒక్కరు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ కిరణ్ ఖరే కోరారు.ఈ సందర్భంగా స్వాధీన పరుచుకున్న వివరాలను వెల్లడించారు. ఇప్పటివరకు స్వాధీన పరచుకున్న నగదు రూ.4,78,0160, లిక్కర్ 3770 లీటర్లు సీజ్ చేసినట్టు పేర్కొన్నారు. జిల్లాలో బైండోవర్ చేయబడిన వ్యక్తులు 451మంది,8 లైసెన్సుడు ఆయుధాలను డిపాజిట్ చేసినట్టు తెలిపారు.



కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని పలు గ్రామాల నుంచి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం మండలంలోని అడ్వాలపల్లి, పెద్దతూండ్ల గ్రామాల్లోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన దాదాపు 50మంది కాంగ్రెస్‌లో చేరారు. వారికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు జక్కు వెంకటస్వామి, యూత్ నాయకుడు రాహుల్, మాజీ సర్పంచ్ రాజునాయక్, సుధాకర్‌రావు, నర్సింగరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్ : కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మంథనిలో కాళేశ్వరం బీఆర్ఎస్ నాయకులు శనిగరం శ్రీనివాస్‌రెడ్డి, దూది రాకేష్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండెల సత్తమ్మ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు, దేవస్థాన మాజీ చైర్మన్ గంట రామనారాయణగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకరయ్య, సీనియర్ నాయకులు షకీల్ పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మాత దినోత్సవం

నవతెలంగాణ-మల్హర్‌రావు

అమ్మ ఒడి ప్రేమ స్వర్గం.. అమ్మ అనే పిలుపు అమతం అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ మాత దినోత్సవం కాటారం కన్వీనర్ చింతలల కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లుగౌడ్ మాట్లాడుతూ తల్లిని మించిన దైవం లేదన్నారు. ఇటీవల కాలంలో అనేకమంది కుమారులు, కుమార్తెలు తమ తల్లుల పట్ల వివక్షత చూపిస్తూ దూరం పెడుతున్నారని, తల్లులకు కుమారులు సరైన సేవ చేయకుండా వద్ధాశ్రమాల్లో చేర్పిస్తున్న ఘటనలు ఎన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.



మరో సీసీ కెమెరా ఏర్పాటు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాల 147 పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాను దొంగలించకపోగా అధికారులు దాని స్థానంలో మరో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. దొంగలించిన సీసీ కెమెరాపై అధికారులు సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. త్వరలో దొంగలించిన సీసీ కెమెరా దొరుకుతుందని ఒక ఉన్నత అధికారి తెలిపారు.

ఫొటో గ్రాఫర్ కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ, మంగపేట

మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ బండెల సాంబయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మతి చెందాడు. ఆదివారం సాంబయ్య దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా బాధ్యులు గడదాసు సునిల్‌కుమార్, ఏటూరునాగారం మండల ఫొటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షులు చిదురాల వాసుదేవ్ హాజరై మతుడి భార్య పిల్లలను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్స్ జిల్లా సభ్యులు వడ్లకొండ శ్రీనివాస్, ఎగ్గడి రవి, మండల అధ్యక్షుడు అక్కపెళ్లి నరేష్, విశ్వనాథ, పిల్లలమర్రి కార్తీక్, వడ్లకొండ సాయి రాజ్, ఉగ్గుమల్ల గణేష్, గొడిశాల వీర వెంకట వర ప్రసాద్ తదితర ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

పోస్ట్ కార్డులతో వినూత్న ప్రచారం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కాటారం మండల కేంద్రంలో స్వయం కృషి స్వచ్ఛంద సేవా సంస్థ వినూత్న రీతిలో ఓట్ ఫర్ సూర్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఓటు హక్కు అనేది మనకు భారత రాజ్యాంగం ఇచ్చిన ఒక గొప్ప వరం, పోలింగ్ డే ఒక పవిత్రమైన ప్రజాస్వామ్య పండగ రోజు అని, ఆ పండగ రోజును హాలిడేగా భావించకుండా, ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా మే 13న తమ ఓటును వేయాలని పోస్టు కార్డులతో ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమాన్ని కాటారం డీఎస్పీ జి రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎస్సై అభినవ్, హరిశంకర్, కొయ్యూరు ఎస్ఐ నరేష్, అడవి ముత్తారం ఎస్సై పి. మహేందర్, స్వయంకషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కొట్టె సతీష్‌తో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు. స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు కాటారం, గారేపల్లిలో ప్రధాన కూడళ్లలో గల వర్తక వ్యాపారస్తులకు, ప్రజలకు ఓట్ ఫర్ సూర్ పోస్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఇలాంటి వినూత్న ఆలోచన కార్యక్రమాన్ని చేపట్టిన స్వయంకషి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులను పలువురు అభినందించారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో భారీ భద్రత

తాడ్వాయి ఎస్సై ననిగంటి శ్రీకాంత్‌రెడ్డి

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని 18గ్రామ పంచాయతీలకు చెందిన 26 పోలింగ్ బూత్‌ల్లో 23లొకేషన్లు, 6 రూట్లలో మండలంలోని అన్ని సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని భద్రత ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎస్సై ననిగంటి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మండల వ్యాప్తంగా 120మంది పోలీసు బలగాలతో భారీ బందో బస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదివారం 'నవతెలంగాణ'తో మా ట్లాడుతూ సోమవారం పోలింగ్ జరగనున్న 26సమస్య త్మకమైన పోలింగ్ బూత్‌లను లెఫ్ట్ వింగ్ ఎక్స్ ట్రీమిజం (ఎల్ డబ్ల్యూ ఈ) వామపక్ష తీవ్రవాదం ఉన్న సమస్యాత్మ కేంద్రాలుగా గుర్తించామని తెలిపారు. దీంతో అక్కడ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం 5గంటల నుండి 144 సెక్షన్, ఆపరేషన్ పార్టీలను మొహరించి రూట్ మైబైల్ టీమ్ల పర్యవేక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌ల్లో సాధారణ భద్రత చర్యలు 144 సెక్షన్, నిఘా టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా ప్రజలు, రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. పోలీస్ ఆదేశాలు ధిక్కరించి ఎక్కడ ఫిర్యాదుల అందిన ఎన్నికల నిబంధన మేరకు పీడీ కేసులు నమోదు చేయనట్లు హెచ్చరించారు.



బొట్ల చక్రపాణి కుటుంబానికి పోతినేని సుదర్శన్‌రావు పరామర్శ

నవతెలంగాణ-రేగొండ

గోరికొత్తపల్లి మండలంలోని చిన్నకోడపాక గ్రామంలో ఈ నెల 3న సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి తండ్రి బొట్ల పోషాలు వడదెబ్బతో మృతి చెందాడు. ఆదివారం బొట్ల చక్రపాణి కుటుంబ సభ్యులను సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలుతో కలిసి పరామర్శించారు. ముందుగా పోషాలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రావు మాట్లాడుతూ పోషాలు ఎంతో కష్టపడి వారి ముగ్గురు కుమారులను ఉన్నత చదువులు చదివించారని,అతని రెండో కుమారుడు చక్రపాణి కమ్యూనిస్టు ఉద్యమంలో పని చేస్తున్నట్టు తెలిపారు. పోషాలు మృతి పట్ల సీపీఐ(ఎం) పార్టీ నుంచి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో బొట్ల. కుమారస్వామి, హనమకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, బొట్ల రంజిత్, తదితరులు పాల్గొన్నారు.



జెడ్పీటీసీ హరిబాబుకు సీతక్క పరామర్శ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మాతృవియోగం చెందిన జెడ్పీటీసీ తుమ్మల హరిబాబును ఆదివారం మంత్రి సీతక్క పరామర్శించి ఓదార్చారు. ముందుగా హరిబాబు తల్లి ధాన్యరాణి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ ప్రచారంలో బిజీగా ఉండడం దూరంగా ఉండడం వల్ల రాలేకపోవడం జరిగిందని అన్నారు. ధైర్యంగా ఉండాలని జెడ్పిటిసి హరిబాబును ఓదార్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, మండల అధ్యక్షుడు పాలడుగు వెంకట కష్ణ, జెట్టి సోమయ్య, జంపాల చంద్రశేఖర్, వెంకటేశ్వర్‌రావు, ఏడుకొండలు, నాగేందర్‌రావు, శివ,నాగమణి పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ములుగు

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్హెచ్ఆర్సి) ములుగు జిల్లా సంయుక్త కార్యదర్శి కూరాకుల బాలకష్ణ మాతమూర్తి సమ్మక్క ఇటీవల బండారుపల్లిలో మతి చెందింది. వారి కుటుంబాన్ని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్యలు ఆదివారం పరామర్శించి సమ్మక్క చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాలకష్ణను అక్కున చేర్చుకుని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య ఓదార్చారు. ఎన్‌హెచ్‌ఆర్సీ సహాయ నిధి నుంచి 25 కిలోల బియ్యం, రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు, ఉపాధ్యక్షులు బొచ్చు రాజేందర్, ప్రధాన కార్యదర్శి వేల్పుల కష్ణ, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి కొడిపాక రవి, కో కన్వీనర్ కత్తుల రమేష్, ములుగు మండల అధ్యక్షులు సంజీవ, ఉపాధ్యక్షులు గంగయ్య, గణపురం మండల అధ్యక్షులు కొంతం మధుకర్, సభ్యులు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.